## స్పందన సమస్యలను సత్వరం పరిష్కరించాలి

సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ప్రతి సోమవారం వివిధ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు ఇచ్చే అర్జీలను పరిశీలించి తక్షణం ప్రజా సమస్యలను పరిష్కరిం చాలని సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అ హ్మద్‌ఖాన్ ఆదేశించారు. సో మవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయనపల్లెకు చెందిన ఏలూరు రాశి అనే బాలిక తన ప్యాకెట్ మనీ దాచిపెట్టి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం చూపించాలని సబ్‌కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బోయనపల్లెలో చలివేంద్రం ఏర్పాటుకు రాశికి బోయనపల్లెలో అనువైన స్థలం చూపించాలని తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డికి సూచించారు. ఈ ఇతరులకు పూర్తిగా నిలిచిన రాశిని సబ్‌కలెక్టర్ అభినందించారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
మంగళవారం 18 ఏప్రిల్ 2023


## ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించండి

### - జిల్లా ఎస్పీ గంగాధర్ రావు

రాయచోటి, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



ప్రజలు స్పందనలో ఫిర్యాదు చేసిన అర్జీలను పోలీసు అధికారులు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పోలీసుల అధికారు లను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ నిర్వహించిన స్పందనకు 56 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులుపై సంబంధిత అదికారులు తగు చర్యలు తసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించాలన్నారు.

# పండుగ వాతావరణంలో ఇళ్ల పట్టాలు పంపిణీ

### - పేదవాని సొంతింటి కలను నెరవేరుస్తున్న సీఎం-కలెక్టర్ గిరీషాపీఎస్
### -ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం-ఎంపీ మిథున్‌రెడ్డి
### -ఇళ్ల పట్టాల పంపిణీ చారిత్రాత్మకం- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి
### - ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర సీఎం ప్రధాన ఉద్దేశం-రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్





పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

పేదవాని సొంతింటి కలను రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేరవేర్చుతున్నారని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అన్నారు. సోమవారం పీలేరు మండలంలోని ఏపీఐఐసీ లేఅవుట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికి ఇల్లు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గిరీషా పీఎస్, లోకసభ ప్యానల్ సీ ్పకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌లు హాజరైనారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లా డుతూ అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇంటి స్థలం మరియు సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. పీలేరులో ఇంటి పట్టాలు పంపిణీ ఒక యజ్ఞంలాగా పండుగ వాతావరణంట జరుగు తుందన్నారు. రాష్ట్రంలో నవరత్నాలు పేదలందరికి ఇల్లు పథకం కింద దాదాపు 35లక్షల మంది పేదవారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం చారిత్రాత్మక విషయం అన్నారు. ఇంతటి మహాయజ్ఞాన్ని రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టారన్నారు. అన్నమయ్య జిల్లాలో ఒక లక్షపదివేల ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు కేవలం పీలేరు మండలం నిరుపేదలకు అర్హులైన వారికి 10వేలు ఇంటి పట్టా లు ఇచ్చామన్నారు. రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యేల కషి చొరవతో పేదవాళ్లుకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పీలేరులో మొదటివిడత 5800 మందికి, రెండోవిడత 2900 మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. ఈరోజు మూడో విడత 2వేల 85 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం ఆలా సంతోషం ఉందన్నారు కేవలం పీలేరులో ఏపీఐఐసీ లేఅవుట్‌లో 5800 ఇంటి పట్టాలు ఇచ్చామని అందులో 500 మంది ఇల్లు నిర్మాణం పూర్తిచేసుకున్నారన్నారు. మిగిలిన వాళ్లందరూ కూడా త్వరగా ముందుకువచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం మీ గడప వద్దకే వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏలక్ష్యంతో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందో ఆలక్ష్యం నెరవేరేలా ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు.

**ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం-ఎంపీ మిథున్‌రెడ్డి:**

ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. మండలంలో వందలాది ఎకరాలు పేదలకు ఇంటి పట్టాల రూపంలో పంపిణీ చేశామన్నారు. పీలేరు మండలంలోనే నవరత్నాలు పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా 12వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు పట్టా తీసుకున్న ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని, ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీగా నేను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నేడు మన జగనన ్న ప్రభుత్వంలో దాదాపు 2 వేల మందికి పైగా ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈప్రభుత్వంలో రెకమండేషన్‌కు తావు లేకుండా పార్టీ, కులమతాలు చూడకుండా అర్హులైన పేదలందరికి మేలుచేయాలన్నదే రాష్ట్ర సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. పీలేరు పట్టణంలో అన్ని వసతులతో కూడిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఊరికి నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరి అధికారంలో పీలేరు అభివద్ధి చెందిందో వివరించి ఈసందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. ఎన్నో కార్యక్రమాలు పేదల సంక్షేమం కోసం కషిచేస్తున ్న సీఎం కి మీఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.

**ఇళ్ల పట్టాల పంపిణీ చారిత్రాత్మకం- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి :**

ఇళ్ల పట్టాలు పంపిణీ చారిత్రాత్మకం అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఇంటి పట్టా నుంచి అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, చేయూత, చేదోడు, వాహనమిత్ర లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటి గడప వద్దకే పాలన అందిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పీలేరులో ఇంత పెద్ద ఎత్తున ఇంటి పట్టాలు ఇవ్వడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. పట్టణంలో 12000 మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. పీలేరు పట ్టణానికి సంబంధించి బైపాస్‌రోడ్డు, పలేరు పట్టణ ప్రజల కోసం స్మశాన వాటిక, పార్కు, 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వంద కోట్ల విలువైన భూమిని ఇంటిపట్టాల రూపంలో పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. వందపడకల ఆసుపత్రి కొరకు ఈప్రభుత్వం రూ.25కోట్లు మంజూ రు చేసిందన్నారు. పీలేరు 40 వాటర్ ప్లాంట్లు మంజూరు చేసి ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ఇస్తున్నామన్నారు. పీలేరులో రైతులు ఎవరు కూడా సంతగేటు రుసుం చెల్లించాల్సి న అవసరం లేదని, ఆమొత్తాన్ని రైతుల తరఫున ఎంపీ చెల్లించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పాలన

## ప్రమాదాలతో రక్తసిక్తం అవుతున్న రహదారులు

రాయచోటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



ప్రమాదాలు జరిగిన సంఘనలను పరిశీలిస్తున్న ఎస్పీ

అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి రోడ్డు ఎక్కాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది ప్రతిరోజు రోడ్లు రక్తసిక్తం అవుతూనే ఉన్నాయి శనివారం తెల్లవారుజామున రామాపురం మండలం నల్లగుట్ట పల్లి సమీపంలో కడప రాయచోటి జాతీయ రహదారిలో రెండు కార్లు ఢీకొని నలుగురు మృతిచెందగా పలువురు గాయాల తో ఆసుపత్రిలో ఉన్నారు జిల్లా అధికార యంత్రాంగం రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయని విషయం స్పష్టమ వుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు రహదారి భద్రత కోసం ఐదు విభాగాలు అయినా పోలీస్, రవాణా ,ఆర్ అండ్ బి, వైద్య, విద్యాశాఖలు, కలిసి పనిచేస్తున్నాయని చెబుతున్న ప్రమాదాల సంఖ్య మాత్రం ఏటా పెరిగి పోతుంది.

### ఆటకెక్కిన రహదారి భద్రతా సమవేశాలు :

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయడం ఆ తర్వాత వదిలేయడం జిల్లాలోని రవాణా పోలీస్ అధికారులకు పరిపాటిగా మారింది రహదారి భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ పలుమార్లు అసంతృప్తి కూడా వ్యక్తం చేసింది డ్రైవర్ల అనుభవం లేని కారణంగా ఓవర్ లోడింగ్ ఇంజనీరింగ్ లోపాలు అధిక వేగం మద్యం సేవించి వాహనం నడపడం, బ్లాక్ స్పాట్స్, ప్రమాదకరమైన మలుపులు, సైన్ బోర్డ్స్ లేకపోవడం ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో లేని ట్రామాకేర్ సెంటర్లు తదితరాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు రహదారి భద్రత సమావేశాలు కలెక్టర్లు ఎస్పీలు ఆధ్వర్యంలో జరగాలి అయితే జిల్లా లో ఎవరు ఈ సమావేశాలను పట్టించుకోవడం లేదు అనే విమర్శలు ఉన్నాయి మలుపులు లేని రహదారులను సరి చేయడం డ్రైవర్లకు విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలను పట్టించుకోవడం లేదు

### డ్రంక్ అండ్ డ్రైవ్ బైకులతోనే అధిక ప్రమాదాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ బైకుల వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయని రవాణా శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి 52% ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరుగుతున్నాయి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు రవాణా శాఖ స్పీడ్ గన్లు, బ్రీతింగ్ అనలైజర్లు తదితర రహదారి భద్రతా పరికరాలు కొనుగోలు అధికారులకు అంద జేయడం జరిగింది టోల్ ప్లాజాల వద్ద పరీక్షలు నిర్వహించాలని సుప్రీంకోర్టు కమిటీ స్పష్టంగా పేర్కొన్న రాష్ట్రంలో ఎక్కడ అమలు చేస్తున్న దాఖలాలు లేవు

### హైవే పెట్రోలింగ్ చెక్ పోస్టుల వల్ల ఆశించిన ఫలితం శూన్యం:

హైవే పెట్రోలింగ్ పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన వీటివల్ల ఆశించిన ఫలితం కనిపించడం లేదు హైవే పెట్రోలింగ్ పోలీసులు జాతీయ రహదారులపై వెళ్తున్న వాహనాల వేగాలను బైకులపై వెళ్తున్న మైనర్ల ను గుర్తించడం వేగాలని నియంత్రించడం హైవే పెట్రోలింగ్ పోలీసులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది అయితే వీరి పర్యవేక్షణ కూడా నామాత్రంగా ఉన్నట్లు విమర్శలున్నాయి ప్రస్తుతం బైకులను మైనర్ పిల్లలు కూడా డ్రైవ్ చేస్తున్నారు వీరి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి కొందరు మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడుపుతున్నారు వీరి వల్ల ఎదుటి వారికి ప్రమాదాలు జరుగుతున్నాయి రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో మల్లూరు అమ్మ జాతర రోజు ఇన్నోవా కారును ముగ్గురు యువకులు బైకుపై మద్యం సేవించి ఢీకొట్టారు ఒక్కరు అక్కడే మరణించగా ఇద్దరికీ గాయాలయ్యాయి ఇలా అనునిత్యం జిల్లాలో ఏదో ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణా నష్టం జరుగుతున్నది జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు

## రోగుల సహాయకుల విశ్రాంతి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



రాయచోటి ఏరియా ఆసుపత్రిలో రోగి సహాయకుల సౌకర్యార్థం విశ్రాంతి గదులను నిర్మింపచేయడం అభినందనీయమని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రూ.36 లక్షల సొంత డబ్బుల వ్యయంతో రోగి సహాయకుల వసతి గదులును రెండింటిని వీరబల్లి మండలం గడికోటకు చెందిన మల్లికార్జునరెడ్డి, వారి కుమారుడు భార్గవ్‌రెడ్డిలు నిర్మించారు. ఆ గదులను సోమవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గదుల నిర్మాణం దాత మల్లికార్జున రెడ్డిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారులు, పట్టణ ప్రముఖులు పూలమాలలు వేసి దుశ్శాలువలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్‌బాషా, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వండాడి వెంకటేశ ్వర్లు, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ మహేశ ్వరరాజు, వెంకట నరసింహారెడ్డి, ఫయాజ్ అహమ్మద్, ఎస్పీఎస్ రిజ్వా ్వన్, షబ్బీర్, రత్నశేఖర్‌రెడ్డి, గువ్వల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్, వైకాపా నాయకుల నుంచి నాకు ప్రాణహాని ఉంది

### - అప్రూవర్ దస్తగిరి

కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, ఆ పార్టీ అధిష్టానం తో తనకు ప్రాణ హాని ఉందని వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన అత ని మాజీ కారు డ్రైవర్ దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎర్రగుంట్లలో దస్తగిరి మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లా డుతూ తాను అప్రూవర్‌గా మారడాన్ని అవినాష్‌రెడ్డి, వైకాపా నాయకులు విమర్శి స్తున్నారని అప్రూవర్‌గా మారిన సందర్భంలో ఎందుకు విమర్శించలేదని, అప్పుడు ఎందుకు వారు మాట్లాడలేదని ఈ సందర్భంగా దస్తగిరి ప్రశ్నించారు. సునితమ్మ వద్ద నుంచి తాను రూ.70వేలు తీసుకొని అప్రూవర్‌గా మారినట్లు ఆరోపిస్తున్న అవినాష్ ఆమె వద్ద నుంచి నాకు ఏ అకౌంట్‌కు డబ్బులు వేసిందో నిరూపిస్తే నేను జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని లేకుంటే మీరు రాజకీయ నుంచి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. వివేకాను హత్య చేస్తే తన జీవితం బాగుపడుతుందని ఆ సమయంలో చెప్పిన ప్రస్తుతం జైలులో ఉన్న నిందితులందరూ ఈనాడు ఎందుకు విమర్శిస్తున్నారో తెలపాలన్నారు. తన వరకు వచ్చే సరికి అవినాష్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వీరి వద్ద నుంచి తనకు ప్రాణ హాని ఉందని దస్తగిరి తెలిపారు. నా ప్రాణానికి ఏమి జరిగినా వీరందరూ బాధ్యత వహించాలని దస్తగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## నిర్ధిష్ట ప్రణాళికతో..
## లక్ష్యాలను అధిగమించాలి

### రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీసి ద్వారా సమీక్షించిన జెసి గణేష్ కుమార్



కడప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాల అమలులో నిర్దేశిత లక్ష్య సాధన దిశగా అడుగులేస్తూ ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని.. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఆర్డీవోలు, తహశీల్దార్ల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ విసి హాలు నుండి జేసీ జి. గణేష్ కుమార్ డిఆర్వో గంగాధర గౌడ్, ఎన్.హెచ్.ఏ.ఐ. ఎస్డీసి పెద్దిరాజులతో కలిసి.. ఆర్డీవోలు, మం డల తహాశీల్దార్లతో భూముల రీ సర్వే, భూ రికార్డుల స్వచ్ఛీ కరణ, భూసేకరణ రెవెన్యూ శాఖలో పెండింగ్ అంశాలు తదితరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవ లు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అం దాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. రెవెన్యూ శాఖలో ఎక్కడా కూడా పెండింగ్ పెండింగ్ అంశాలు కనిపించకూడదని డివిజనల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీసర్వే ప్రక్రియలో అన్ని పనులను రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండల తహాశీల్దార్లు క్షేత్ర స్థాయిలో ఆ ఏర్పాట్లన్నింటినీ నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా.. అర్హులయిన ప్రతి ఒక్కరికీ.. 90 రోజుల్లో హౌసింగ్ పథకం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న సంపూర్ణ గృహహక్కు కోసం చేపడుతున్న ఓటీఎస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను.. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో భూసేకరణ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రభుత్వ సర్వీసుల కోసం వచ్చే సర్వీసు రిక్వెస్టులను పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయం లోపు క్లియర్ చేయాలన్నారు. ప్రతినెలా ప్రభుత్వం చేపడుతున్న.. డోర్ టు డోర్ రైస్, సరుకుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్లో విక్రయాలు జరగకుండా చూడాలన్నారు. జివిస్ డబ్బ్యు సేవలను ఎలాంటి సంకేతికలోపాలు లేకుండా సమర్థవంతంగా, సంతృప్తికరంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి (కడప), శ్రీనివాసులు (జమ్మలమడుగు), వెంకటేశ్వర్లు (పులివెందుల), వెంకట రమణ (బద్వేలు) మండల తహాశీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు హాజరు కాగా.. కలెక్టరేట్ విసి హాల్ నుండి సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు హాజరయ్యారు.

## స్పందన అర్జిదారుల సమస్యలు పరిష్కరించని అధికారులపై కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



స ్పందన కార్యక్రమంలో అందిన అర్జీదారుల సమస్యలను నిర్ణీత సమయంలోగా వేగవంతంగా పరిష్కరించాలని పరిష్కరించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ, సర్వే శాఖ ఏడి జయరామ్, వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ ్వరమ్మలు కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల క్షుణ్ణంగా పరిశీలించిక్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందేలా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులను పదేపదే త్రిప్పుకునే అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలు జటిలంగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## పాడి రైతులకు తప్పని తిప్పలు

### వేసవిలో పాడి గ్రాసం కొరత

రామసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:



పాడి రైతాంగానికి గడ్డి కష్టాలు తీవ్రరూపంలా మారాయి. దీనికి తోడు ఎండలు అధికంగా ఉండడంతో పాడి ఆవులను పోషించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం 8గంటలకే బాణుడు విశ్వరూపం దాల్చుతున్నాడు. పశువులకు అవసరమైన పచ్చి, ఎండు గడ్డికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సొంతంగా రైతులకు పొలాల్లో పచ్చగడ్డి ఉన్నవారికి కొంత కష్టం తగ్గినా ఏ మాత్రం గడ్డిలేని వారికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. రామసముద్రం మండలం లో పదేళ్లుగా వ్యవసాయంను మాని పాడి పశువులపై ఆధారపడుతున్నారు. వారి కుటుంబ పోషణకు పాడిఆవులే ఆధారం అవుతున్నాయి. దీంతో వీటిని పోషిం చేందుకు ప్రతిరోజూ శ్రమించాల్సి వస్తోంది. పొలాల వద్ద ఉన్న పచ్చగడ్డిని తీసుకు వచ్చేందుకు రైతులు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్, ఆటోలను వినియోగిస్తున్నారు. ఎండుగడ్డి లేకపోవడంతో దూర ప్రాంతాల నుండి కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా తీసుకువస్తున్నారు. ఒకొక్క ట్రాక్టర్ గడ్డి వేల రుపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఈ గడ్డిని తీసుకురావాలన్నా కష్టతరంగా ఉంది. మండలంలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం పాడి ఆవుల పోషణ భారం అవుతుంది. కుటుంబ అవసరానికి పయోగపడుతుండడంతో పాడి ఆవులను కంటికి రెప్పలా కాపాడుకొంటున్నారు. ఈ నేపథ్యంలో దూర ప్రాంతాల్లో ఉన్న గడ్డిని తీసుకువచ్చి వాటిని పోషించాల్సి వస్తోంది.

## 24న కేంద్ర ముస్కాన్ బృందం జిల్లా ఆసుపత్రి పర్యటన

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని చిన్న పిల్లల విభాగం, ఎస్ఎన్సియూ విభాగాల్లో ప్రామాణాలు పాటించాలని ప్రమాణాల దృవీకరణ సంస్థ జిల్లా పర్యవేక్షణాధికారిణి డాక్టర్ ప్రభావతి, జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలి అన్నారు. ఈనెల 24న కేంద్రం నుంచి ముస్కాన్ బృందం మదనపల్లె జిల్లా ఆసుపత్రిని తనికీ చేస్తుందన్నారు. కేంద్రం బృందం నుంచి వచ్చిన మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ దివాకర్, చిన్న పిల్లల వైద్యులు సురేష్, ఎస్ఎన్సియూ ఇన్చార్జ డాక్టర్ వెన్నెల, నర్సింగ్ సూపరింటెండ్ంట్ నాగశ్రీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్దురాలు మృతి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వృద్దురాలు సోమవారం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో ఇటీవల గుర్తుతెలియని ఓ వృద్దురాలు రోడ్డుదాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని వెళ్ళింది. ప్రమాదంలో గాయపడిన వృద్దురాలిని స్థానికలు జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వృద్దురాలికి చికిత్సలు అందించారు. ఆమె తన పేరు నాగమ్మ(70) అని చెప్పినట్లు వైద్యులు తెలిపారు. వార్డులో చికిత్స పొందుతున్న వృద్దురాలి పరిస్థితి విషమంగా మరాడంతో మృతి చెందింది. పోలీసులు పరిశీలించి గుర్తు తెలియని వృద్దురాలిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14నుంచి 20వరకు జరుగుతున్న నేపథ్యంలో భాగంగా సోమవారం స్థానిక విజయభారతి స్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి స్కూల్ కరస్పాండెంట్ సేతు పాల్గొన్నారు. అగ్నిమాపక కేంద్రాదికారి మాబు సుబాన్ మాక్డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించి అగ్నిప్రమాదం సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై చైతన్యం కల్పించారు. ప్రమాదం జరిగినపుడు అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పురుషోత్తంనాయుడు, ఎం.మురళి మోమన్నాయక్, విజయకుమార్, ఇమ్రాన్బాసా పాల్గొన్నారు.

## హర్యానాలో శ్రీజ్ఞానాంభిక కళాశాల విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



హర్యానాలో గురుజంభేశ్వర్ యూనివర్శిటి మాజీ ఛైర్మెన్ డాక్టర్ మిలింద్ పార్లే, మాజీ డీన్, ఛైర్మెన్, తెలంగాణ మహిళా యూనివర్శిటి మాజీ వీసి విద్యుల్లత చేతుల మీదుగా రమ్య ఉమెన్ రిసెర్చ్ అవార్డు అందుకొన్నారు. ప్రతిభ కనపరచిన రమ్యను కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు. పాండిచ్చేరిలో జరిగిన ఐఎన్ఎస్ఓ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కూడా అభినందించారు.

## ఆర్టీసి బస్సు బైక్ ఢీ

### ఇద్దరికి గాయాలు

మైదుకూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

మైదుకూరు మండలం మిట్టమానుపల్లి స్కూల్ దగ్గర సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. వివరాలల్లోకి వెళితే బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరు వస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు వనిపెంట నుండి మిట్టమానుపల్లె కు వెళ్తున్న బైక్ ను డీ కొనడంతో బైక్ మీద వెళ్తున్న చాగంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి (30) తండ్రి వెంకట సుబ్బారెడ్డి, కేశవా పురం మరియు రంగారు రంగారెడ్డి (69)తండ్రి పోలిరెడ్డి మిట్టమానుపల్లి గ్రామానికి చెందిన వారికి గాయలైనట్లు తెలిపారు. వారిని 108 అంబులెన్సు లో ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు

## పక్కా గృహాల లక్ష్యాన్ని సాధించండి

దువ్వూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



మండల పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన పక్కా గృహల నిర్మానాల లక్ష్యాలను సాధించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పక్కా గృమాల నిర్మాణంపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇందులో వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పక్కా గృహాలు నిర్మించుకునేందుకు అన్ని వసతులు సమకూరుస్తున్నామని వాటిని పూర్తి చేయాలన్నారు. ఎప్పటి కప్పుడు పక్కా గృహాలకు కావాల్సిన ఇసుక, సిమెంటు, కడ్డీలు అందజేస్తున్నా మని లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. అనతంతరం తహసీల్దారు ఆర్యాలయంలో మండల స్థాయి అధికారులతో స్పంద న నిర్వహించారు. పలువురు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించడంతో వాటి ని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పంచా యతీరాజ్ ఏఈలు శివకుమార్, సుబ్రమణ్యం, ట్రాన్స్కో ఏఈ వీరారెడ్డి, వ్యవ సాయాధికారి అమర్నాథ్రెడ్డి పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

దువ్వూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్ మోహన్రెడ్డిదని వారి సంక్షేమమే జగనన్న లక్ష్యమని మూడిండ్లపల్లె సర్పంచ్ రాజగోపాల్రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో వారికి గుర్తు చేశారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలని ఎటువంటి అవినీతి లేకుండా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు. జగనన్నను ఆశీర్వదించాలని తెలిపారు. కార్యక్రమంలో కోనిరెడ్డి, మనోహర్రెడ్డి, సంజీవ్రెడ్డి, వీరారెడ్డి, గృహ సారథులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అన్నదానం

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



కడప నగరం ప్రకాష్నగర్లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనాచి విద్యాలయంలో దేవినేని రాజశేఖర్ 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషావలీ మాట్లాడుతూ పేద వారికి సేవ చేయాలన్న తపన కలిగిన వ్యక్తి రాజశేఖర్ అని కొనియాడారు. అలాంటి నాయకుడు చనిపోయి ఆరు సంవత్సరాలు అయినప్పటికీ ఆయన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు అన్నదాన సేవ కార్యక్రమాలు నిర్వహించడం మార్గదర్శకం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలను నిర్వహిం చారు. కార్యక్రమంలో నరేంద్రనాథ్, శ్యాం, బద్రి, మునేంద్ర, సత్తి సంజీవ్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పుట్టా

దువ్వూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



స్థానిక దువ్వూరులోని మసీదులో సోమవారం మైదుకూరు తెదేపా ఇన్ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైందని, ఉపవాసాలు ఉండి ఈ పండగ జరుపుకుంటారన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం నాయ కులు తాహర్ హుసేన్, బాసామొహిద్దీన్, సయ్యద్ బాషా, మాజీ సర్పంచ్ హుసేన్ సామెబ్, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, సంజీవ్రెడ్డి పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

ములకల చెరువు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



అతిగా మద్యం సేవించి మృతి చెందినట్లు ములకల చెరువు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బెంగళూరుకు చెందిన రవి(45) మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత 15 రోజుల క్రితం ఉపాధి కోసం ములకల చెరువు చేరుకున్నాడు. మండలంలోని అడవి చెరువులో మేస్త్రీగా ఓ ఇంటికి పనులు చేపట్టాడు. పనులు ముగించుకొని అడవి చెరువు నుంచి ములకల చెరువు వస్తుండగా రోడ్డు మార్గంలో అతిగా మద్యం సేవించి ఉండడాన్ని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. అనంతరం ములకల చెరువు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఈ విద్యా సంవత్సరం నుండే నూతన పాలిటెక్నిక్ కాలేజీ ప్రారంభం

మైదుకూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మైదుకూరు కు క్రొత్తగా మంజూరైన పాలిటెక్నిక్ కాలేజి ఈ విద్యా సంవత్సరము నుండే ప్రారంభించబడుతుందని కాలేజీ ప్రిన్సిపల్ గురు మూర్తిరెడ్డి అన్నారు. ఈ కాలేజీలో జగనన్న విద్యా దీవెన వంటి పథకం అందాలంటే విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా చేరాల్చి ఉంటుందని అన్నారు. 2023 విద్యా సంవత్సరానికి పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 30వ తేది నాటికి ముగుస్తుందని ఈ ప్రవేశ పరీక్షకు గాను ఓసి, బీసీ వారికి రూ'' 400 లు మరియు ఎస్సీ,ఎస్టీ వారికి రూ''100లు పరీక్ష ఫీజ్ చెల్లించి ఎంట్రెన్స్ వ్రాయవలెనని కోరారు. ఈ సంవత్సరము సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, మెటాలర్జీ, ఐఓటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) అను బ్రాంచీలు ప్రారంభిస్తున్నామని కాలేజీ ప్రిన్సిపల్ గురుమూర్తి రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బి.కొత్తకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



ముందు వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ ప్రమాదానికి గురైన ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కతనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన నీలమ్మ గత శనివారం తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలోని తన అక్క స్వగృహానికి జాతర నిమిత్తం వెళ్లారు. ఆదివారం జాతర చూసుకొని సోమవారం ఉదయం 6 గంటలకు తన అన్న కుమారుడు నవీన్ ద్విచక్ర వాహనంలో తన అన్న ఊరైన పీటీఎం మండలం గొడుగు వారిపల్లికు వెళ్తుండా మల్లెల క్రాస్ వద్ద తన ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఓవర్ కేక్ చేస్తూ ఎందురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొన్నాడు. జరిగిన ప్రమాదంలో నీలమ్మ ద్విచక్ర వాహంలో నఉంచి ఎగిరి పడి తలకు, మెడకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు దనుష్ (7) స్వల్ప గాయాలతో ప్రాణా నుంచి బయటపడ్డాడు. నవీన్ అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు బి.కొత్తకోట ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఉపనయన మహోత్సవం

పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః

గురువారం ఉదయం శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్యుల జయంతి సందర్భంగా శ్రీకంచి పీఠం ఆదేశానుసారం సామూహిక ఉపనయనములు పీలేరు ఆర్య వైశ్య కళ్యాణమండపం నందు జరుగును, 27వ తేదీ గురువారం శ్రీశంకరాచార్యుల వారి చిత్రపటం ఊరేగింపు తదుపరి సభ్యుల సంక్షిప్త సమావేశం జరుగును. ఉపనయనం చేయదలచినవారు తమ వటువు పేరును 22వ తేదీ లోపు మోదుచేసుకోవలెను. ఉపనయన కార్యక్రమానికి దూర ప్రాంతాలనుంచి వచ్చు వటువు కుటుంబ సభ్యులకు 26వ తేదీ రాత్రి భోజనం, వసతి ఏర్పాటు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయబడును. సెల్నెంబరు 9346437572, 8179962025లను సంప్రదించాలన్నారు

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

### – కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



ముస్లిం మైనార్టీ ఆర్ఫనైజ్ కార్యా లయంలో సోమవారం మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా బుచ్చర్ మైనార్టీ పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేదలకు దాన ధర్మాలు చేయడం పుణ్య ఫలమన్నారు. ఉపవాస దీక్షలతో అల్లాహ్కు దగ్గర కావడమే రంజాన్ మాసం ప్రత్యేకత అన్నారు. కార్య క్రమంలో మేనేజర్ హాజీఖాన్, హజ్ కమిటీ సభ్యులు ముస్తాక్ అహ్మద్, షామీర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయండి

### – ఎంఈవో రెడ్డి శేఖర్

బి.కొత్తకోట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అంకిత భావంతో పని చేసే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎంఈవో రెడ్డిశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎంఆర్సీ భవనంలో ఈనెల 12, 13 తేదీల్లో కౌన్సె లింగ్ ద్వారా మండలానికి వచ్చిన ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష జరిపారు. ఉపాధ్యాయులు విద్యార్తులకు నాణ్యమైన విద్యా బోధన వారికి నచ్చిన రీతిలో అభ్యసన స్థాయిని పెంపొందించాలన్నారు. జిల్లా ఎస్టీయూ జిల్లా నాయకుడు భాస్కర్రెడ్డి మాట్లాడుతూ పాఠశాల పరిధిలోని విద్యార్థుల సంఖ్యను పెంచి వారిలో పఠనా శక్తి పెంచి పాఠశాలలు బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రఘునాథ్, యూటీఎఫ్ అధ్యక్షుడు నీలేష్, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతనంగా నియమించబడిన ఉపాధ్యాయులు అలేటిపల్లెకు నారాయణ స్వామి, బలసరిపెంటకు వాసుదేవ, చలిమామిడికి మునిరెడ్డి, గుడిపల్లికు శేషాద్రి, గొల్లపల్లెకు అరుణాదేవి, కంబాల పల్లెకు కృష్ణారెడ్డి, నామాలపల్లెకు విజయమోహన్, ఆదిమానిపెంటకు అబ్దుల్ ఖాదర్ నియమితులయ్యారు.

## మైనారిటీల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః



పీలేరు పట్టణంలో సోమవారం ఎంపీ, ఎమ్మెల్యేలు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముస్లిం మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని నూతన షాదీమహల్ను ఎంపీ, ఎమ్మెల్యే, మైనారిటీ కమిషన్ఛైర్మన్తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం అభివద్ధి వైకాపా అదికారం చేపట్టినప్పుటి నుంచి శరవేగంగా జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి నవరత్నాలతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అంద జేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. స్థానిక ముతవల్లీల ఆధ్వర్యంలో వైకాపా అధికారంలోకి రావాలని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,ఎంపీ మిథున్రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి క్షేమంగా ఉండాలని కోరారు.

పీలేరు పట్టణంలో సోమవారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి షాదీమహల్ శంఖు స్థాపన, తిరుపతి మార్గంలోని ఆర్ఓ ప్లాంటు, ఒంటిల్లు ఆర్ఓ ప్లాంటు, ముదుపుల వేముల వాటర్ప్లాంటు, మేళ్లచెరువు ఆర్ఓ ప్లాంట్లును గూడరేవుపల్లె ఆర్ఓ ప్లాంటులను ప్రారంభించారు. ప్రజలు ఆర్ఓ ప్లాంటులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా ప్రజలందరికి మినరల్ వాటర్ అందించాలన్న ఉద్దేశ్యంతో వాటర్ప్లాంటులనుప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం గూడరేవుపల్లెలోని సచివాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు, ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి , ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ నాయుడు, ఎంపీపీ కంభం సతీష్రెడ్డి , సర్పంచి హబీబ్బాషా,జడ్పీటీసీ రత్నశేఖర్రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసి కేవి.పల్లె యూత్ కన్వీనర్

కేవి.పల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః



పీలేరు మండలంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి తో కలిసి పలు అభివద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపనలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇళ్ల పట్టాలు పంపిణీ, నూతన సచివాలయ భవనం, వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవంలో పాల్గొనటానికి విచ్చేసిన యువనేత రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి అనం తరం మండలంలోని సమస్యలు గురించి చర్చించారు. పలు అభివద్ధి కార్య క్రమాల గురించి చర్చించి మండల అభివద్ధికి సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

వాల్మీకిపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని పునుగుపల్లె వద్ద సోమవారం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి మద్యంతాగి వాల్మీకిపురం నుంచి చింతపర్తి వైపు ద్విచక్రవాహనంలో వెళుతూ పునుగుపల్లె క్రాసు వద్ద ఉన్న స్పీడు బ్రేకర్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర రక్తగాయాలైయ్యాయి. గమనించిన స్థానికులు 108లో స్తానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాహానానికి సంబంధించిన రికార్డులు, బాధితుడు వద్ద ఎటువంటి వివరాలు లభ్యం కాకవపోడంతో బాధితులు వివరాలు ఏమీ తెలియరాలేదు. స్తానిక ఏఎస్సై లీలావతి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడి

వాల్మీకిపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



ప్రకతి వ్యవసాయంతో చేపట్టే 30 రకాల విత్తనాల సాగుతో రైతుకు అధిక దిగుబడులతో పాటు మంచి ఆదాయం సాధించవచ్చునని ప్రకతి వ్యవసాయాధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని జర్రావారిపల్లెలో రైతు ఆనంద్కు చెందిన ఎకరం వ్యవసాయ పొలంలో ప్రకతి వ్యవసాయ సాగు పద్దతిలో 30 రకాల విత్తనాలను విత్తారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో తోటి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా 30 రకాల విత్తనాలతో పాటు ఘన జీవామృతం కలిపి విత్తే పద్దతులను రైతులకు సూచించారు. కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది బాషా, పెద్ద రెడ్డెయ్య, అనురాధ, శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



వాల్మీకిపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః

అగ్ని ప్రమాదాలు జరిగే సమయం లో భయం వద్దని, అప్రమత్తంగా వ్యవహ రిస్తే ప్రమాదాలను దూరం చేయవచ్చునని స్థానిక అగ్నిమాపక ఇన్చార్జి సుబ్బ రాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్థానిక బాలికలు జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో అగ్నిప్రమాదాలు నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో సుబ్బరాజు మాట్లాడుతూ వేసవి సమయంలో అగ్గిపెట్టెలతో ఆడుకోకూడదని చిన్నపాటి అగ్గినిప్పు కనపడిన నీటితో ఆర్పివేయాలన్నారు. ప్రమాదాలు సంభవిస్తే తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన ప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదాల నివారణపై ప్రాథమి కంగా తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది బాబయ్య, శ్రీనివాసులు, రాజ గోపాల్ నాయక్, రవి, కిరణ్బాబు, చైతన్య, శివశంకర్, స్తానికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

పీలేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః



అగ్ని ప్రమాదాల నివారణ విషయంలో విద్యార్తులకు చాలా అవసరం అని అగ్ని మాపక అధికారి సుబ్బరాజు, బి.శా ్యం ప్రకాష్లు తెలిపారు. సోమవారం పట్టణంలోని చిత్తూరు రోడ్డులో ఉన్న శ్రీభువన విద్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా నాలుగవ రోజు విద్యార్తులకు గ్యాస్ ఫైర్, ఆయిల్ ఫైర్, రిస్కు మెథడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఎక్కడైనా విపత్తులు సంభవించినప్పుడు వాటిని ఏవిధంగా ఎదుర్కో వాలి అన్న అంశాలపై ప్రాక్టికల్గా తెలియజేశారు. విద్యాలయం ప్రిన్సిపాల్ గుణలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్తులు అగ్నిమాపక సిబ్బంది, హేమాద్రి రెడ్డి, శ్రీనివాసులు, కష్ణమూర్తి, వెంకటేష్, రెడ్డిశేఖర్, షఫీ, షకీల్ పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

రామాపురం, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని నీలకంఠరావుపేటకు చెందిన షేక్ నియాజ్, షేక్ ఇషాక్ బాషా, షేక్ గయాజ్, ఇఫ్తార్ విందుకు సోమవారం రాత్రి రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్ఛార్జ్ ఆర్. రమేష్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగ నెల రోజుల పాటు భక్తిశ్రద్దలతో ఉపవాసం ఉండి పండుగను జరుపుకోవడం విశేషమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కాలాడి ప్రభాకర్, టిడిపి సీనియర్ నాయకుడు నరేంద్రకుమార్రెడ్డి, క్లస్టర్ ఇన్ఛార్జ్ రామకృష్ణ గౌడ్, రాజారావు, తెలుగు యువత రవిశంకర్రెడ్డి, రెడ్డిబాషా, మండ వెంకటరమణ పాల్గొన్నారు.

## మహాభారతం విగ్రహాలు ఊరేగింపు

రామాపురం, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



ఈనెల 23వ తేదీ నిర్వహించనున్న మహాభారతానికి నల్లగుట్టపల్లి గ్రామం లో విగ్రహాలు ఊరేగింపు సోమవారం నుండి ప్రారంభించారు. ఈ మహా భారతాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలని కమిటీ సభ్యులు కోరారు. రాయచోటి శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్రెడ్డి ఈ మహాభారతం రామాపురం మండలం లో ప్రతి సంవత్సరం నిర్వహించాలని కమిటీ సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ ్వనాథరెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మద్ది రేవుల రమేష్, సింగిల్ విండో పెద్దిరెడ్డి, వైసిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, ప్రసాద్రెడ్డి, నాగబసిరెడ్డి, మోపూరి భక్తవత్సలరెడ్డి, దొర, అంజనరెడ్డి, మహే శ ్వరరెడ్డి, సత్యయాదవ్, శ్రీహరి స్టోన్ క్రషర్ హరినాథ ఓబులేసు, నరేంద్ర కుమార్రెడ్డి పాల్గొన్నారు.

## మోడి పాలనలో సామాన్యులకు మాటలు - సంపన్నులకు మూటలు

### – సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వెంకటేష్

గాలివీడు, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



మోడి పాలనలో సామాన్యులకు మాటల గారడీ చేస్తూ సంపన్నులకు మూటలు అందజేస్తున్నారని సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం గాలివీడు బస్టాండ్ ఆవరణంలో సిపిఐ ప్రచార బేరిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, బిజెపి మోడిని సాగనంపుదాం, దేశాన్ని కాపాడు కుందాం అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని తద్వారా ఉద్యోగ ఉపాధి రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. మోడిపాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్న మైందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి సామాన్యులపై ఎడాపెడా భారాలు మోపుతూ ప్రధాని మోడీ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, కృష్ణమూర్తి, దీపక్, రమేష్ నాయక్, శివ, మస్తాన్, అంజి పాల్గొన్నారు.

## ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో స్వస్థలం చేరిన మహిళ

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



జీవనోపాధి కోసం గత 15 నెలల క్రితం లక్ష్మీదేవి కువైట్కు వెళ్లారు. జహరా ప్రాంతంలో ఇంటి పని చేస్తుండేది. ఎక్కువగా పని ఒత్తిడి, ప్రతి చిన్న విషయానికి స్పాన్సర్ కొట్టడం వంటి చిత్రహింసల కారణంగా కష్టాలు పాలైందని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ పేర్కొన్నారు. మరో వైపు ఇండియాలో ఆమె భర్త అనారోగ్యం పాలై పక్షవాతం బారిన పడడంతో స్వదేశానికి తిరిగి వెళ్లిపోతానని స్పాన్సర్ను కోరినా పంపించలేదన్నారు. విధి లేక ఆమె ఇంటి నుంచి తప్పించు కొని పారిపోయి కువైట్లోని భారత రాయభార కార్యాలయం అధికారులను కలిసి వేడుకున్నారని తెలిపారు. ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహే శ్వరరెడ్డి భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి సంబంధిత పేపర్ వర్కు పనులు పూర్తి చేశారు. ఆమెను స్వదేశానికి పంపే ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్సీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి వెంటనే స్పందించి ఆమెకు సహకారాలు అందించి స్వదేశానికి వెళ్లేందుకు కృషి చేసే వారు. నాయని మహేష్ రెడ్డి, వైకాపా కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్రెడ్డి, సురేష్కుమార్రెడ్డి సహాయంతో టికెట్ డబ్బులు సమకూర్చారు. లక్ష్మీదేవి కువైట్ నుంచి బయలుదేరి సురక్షితంగా అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సీఎం రాజపల్లికు తిరిగి చేరిందన్నారు. కువైట్ భారత రాయభార కార్యాలయ అధికారులకు నాయిని మహేశ్వరరెడ్డి వైఎస్ఆర్సీపీ కువైట్ కమిటీ కన్వీనర్ బాలిరెడ్డి, చింతారెడ్డయ్య రెడ్డి, సురేష్రెడ్డి, మన్నూరు చంద్రశేఖర్రెడ్డి సీఎం జగన్మోహన్రెడ్డికి, ఏపీఎన్ ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## అర్జీలను పరిష్కరిస్తాం

### – కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్చంద్

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



కడప నగర వాసుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్చంద్ తెలిపారు. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం యథావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహించారు. కడప నగరవాసుల నుంచి వచ్చిన 37 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కడప వాసుల సమస్యలను పరిష్కరిస్తా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, రెవెన్యూ ఆఫీసర్లు విజయభాస్కర్గౌడ్, కన్నయ్య, ఆర్ఐలు విశ్వనాథ్రెడ్డి, షఫీఫ్, గఫార్ బాషా, కనకరాజు, డీసీపీ సంజీవ్కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీవో రామారావు, టీపీఎస్ చంద్రమోహన్, టీపీఎస్ శిరీష, శివ కుమార్, సర్వేయర్ జోసఫ్, ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ నారాయణ స్వామి డీఈఈలు కరీముల్లా, రాజేష్, అభిజిత్, హుసేన్, వేణుగోపాల్, ఏఈలు మణి గోపాల్రెడ్డి, దిల్షాద్, నిరూపమా, స్వరూప, అబ్దుల్ రవూఫ్, అంజినీ కుమార్, విశ్వకిరీటి, ఎంహెచ్ఓ ప్రశాంత్ వర్ధన్, మలేరియా ఆఫీసర్ భరత్కుమార్, ఏడీ అనిల్కుమార్, సూపరింటెండెంట్లు గుర్రప్ప, రవిబాబు, అసిస్టెంట్ సూపరిం టెండెంట్ విష్ణువర్ధన్రెడ్డి, మెప్మా సిటీ మేనేజర్ హరిప్రసాద్రెడ్డి పాల్గొన్నారు.

## ఆధారాలతో సమస్యలను విన్నవించండి

### స్పందనలో ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ప్రజలు సమస్యలు విన్నవించే టప్పుడు ఆధారాలతో విన్నవించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమ వారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై ఆర్డీఓకు విన్నవించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడతూ సమస్యను బట్టి ఆయా మండలస్థాయి అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకొంటా మన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందేలా కూడా చర్యలు తీసుకొంటామన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు విన్నవించిన సమస్య లపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు.

## మోడీ, జగన్‌లు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య



మదనపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సభ్యులు జి.ఈశ్వరయ్య తెలి పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలం భిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారబేరీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తన మిత్రబృందమైన అంబానీ, అదానీ కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. కార్మిక హక్కులను హరిస్తూ చట్టాలను కోడ్‌ల రూపంలో తీసుకువచ్చి కార్పోరేట్‌లకు ప్రయోజనాలను చేకూర్చుతున్నారన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని అప్రజాస్వామికంగా తొలగిస్తే రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపలేదన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పుల్లో కూర్చుతున్నా రన్నారు. కడప నుంచి బెంగుళూరు రైల్వేలైన్ మార్గం మార్చడం దుర్మార్గ మన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఎందుకు నమ్మాలని ఆయన ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విషయంలో కూడా కేంద్రం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిఎల్.నరసింహులు, పి.శ్రీనివాసులు, సాంబశివ, క్రిష్ణప్ప, మహేష్, శర్మ, కె.మురళి, తిరుమల, దేవా, సూరి, సిద్దన్న, రెడ్డెప్ప, రవి పాల్గొన్నారు.

## స్పందనా సమస్యల పరిష్కారానికి చర్యలు

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మున్సిపల్ స్పందనాలో ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి చర్య లు తీసుకోవడం జరుగుతుందని ఛైర్ పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమ వారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనా కార్యక్రమానికి ఛైర్ పర్సన్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా పారిశుద్యం, నీటిఎద్దడి, వీధిదీపాల మరమ్మత్తులు లాంటి వాటికి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు విన్నవించిన సమస్యను పట్టి గడువులోపు పరిష్కారానికి చర్యలు తీసు కొంటా మన్నారు. వేసవిలో ప్రజల నీటి ఎద్దడితో ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజలు స్పందనాలో ఆధారాలతో కూడిన సమస్యలను అర్జీల రూపంలో విన్నవించాలన్నారు. కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, ఆర్‌ఓ పల్లవి, డిఈ శిరీష, ఏఈ స్నేహప్రియ, ఇన్‌చార్జ్ టిపిఓ పూర్ణ పాల్గొన్నారు.

## వేసవిలో ఈతతో సేద తీరుతున్న ప్రజలు



మదనపల్లె, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : వేసవిలో ఎండతాపానికి పలుచోట్ల వ్యవసాయ బావులు, చెరువుల్లో ప్రజలు ఈత ఆడుతూ సేదతీర్చుకోవడం జరుగు తోంది. 15రోజులుగా ఎండ వేడి అధికం కావడంతో ప్రజలు బయట వచ్చేందుకే భయాందోళన చెందుతున్నారు. చల్లటి వాతావరణానికి పేరుపొందిన మదనపల్లెలోనే రోజూ 36నుంచి 37సెంటిగ్రేడ్‌ల ఉష్ణోగ్రత నమోదు అవుతోంది. ఈ వేడికి ప్రజలు రోడ్లమీద తిరిగేందుకు భయ పడుతున్నారు. మద్యాహ్నం సమయంలో పట్టణంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనపడుతున్నాయి. వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు కూడా ఈత కొదు తూ పలుచోట్ల సేద తీరుతున్నారు. మే నెలాఖరు వరకు ఇదే ఎండలు ఉంటా యంటూ పలువురు చెబుతున్నారు.

## జంటల టెంకాయచెట్లు..భలే..భలే



రామసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఒకే మొదుల్లో రెండు టెంకాయచెట్లు ఏపుగా ఉన్నాయి. పక్కపక్కనే ఇవి ఉండి ఏపుగా పెరిగాయి. రహదారిపక్కనే ఈ చెట్లు ఉండడంతో ప్రయాణికులను ఆకర్షి స్తున్నాయి. రామసముద్రం మండలం కాపల్లె సమీపంలోని రోడ్డు పక్కన రెండు టెంకాయచెట్లు ఒకే మొదుల్లోనే పెరి గాయి. వీటి మద్యన కొంత దూరంలో మరో టెంకాయ చెట్టు ఉంది. దగ్గరకు వెళ్ళి చూస్తే ఈ చెట్లు మూడుగా కనపడి కనువిందు చేస్తున్నాయి. కొత్తపల్లి సమీపంలోని రోడ్డు పక్కన రెండు టెంకాయ చెట్లు ఆకాశం ఎత్తు ఉండేలా ఏపుగా పెరిగి ఉన్నాయి. ఈ రెండు చెట్లు కూడా ఒకే మొదలు నుంచే పక్కపక్కన ఉండి పెరిగాయి. వీటిని ఆసక్తిగా చూస్తున్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న



రామసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మండలంలోని జగనన్నే మా భవిష్యత్తు అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమ వారం కురవపల్లె సర్పంచ్ రెడ్డప్పనాయుడు, సర్దార్‌బాషాల ఆధ్వర్యంలో తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పాల్గొన్నారు. గ్రామాల్లోని ప్రతి గడప గడపకు వెళ్లి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ది పనులు గురించి వివరించారు. నవరత్నాలు పథకాల అమలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డెప్ప, సర్దార్‌బాషా, వైస్ సర్పంచ్ దొరబాబు, అరుణకుమారి, సుబ్రమణ్యం, శీన, మాజీ తలారి అమర, మునిబోయనపల్లె రెడ్డప్ప, సచివాలయ గృహసారధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి

### ఆర్‌ఆర్ డైరెక్టర్ ద్వారకనాథ్



కురబలకోట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాలని ఆర్‌ఆర్ డైరెక్టర్ ఎన్.ద్వారకనాథ్ అన్నారు. సోమవారం మిట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటి వారు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏడాదికి మూడుసార్లు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. విద్యార్థులు అవయవ దాన మార్పిడి చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మొదట ఆయన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు 150మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెఎస్‌ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం



కడప ఏప్రిల్ 17, ప్రభాతవార్త: కడప నగర శివారులోని కెఎస్‌ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్న ఏ. వల్లీబాషాకి జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజి కల్ విశ్వవిద్యాలయం (అనంతపురం) వారు పిహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో సర్ విశ్వేశ్వ రయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మదన పల్లెలో ఆచార్యులుగా పని చేస్తున్న డాక్టర్ బి డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో CERTAIN INVESTIGATION ON SUPER -RESOLUTION IMAGE RECON-STRUCTION TECHNIQUES "అనే అంశంపై పరిశోధన చేయడం వలన జేఎన్‌టి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు. జాతీయ అంత ర్జా తీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. పిహెచ్‌డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధాన ఆచా ర్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, ఈసీఈ విభాగాధి పతులు డాక్టర్ జి. హేమలత, తోటి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పిహెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

## స్విమ్మింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: వేసవిలో విద్యార్థులు బావులు, చెరువులు, కుంటల్లో స్విమ్మింగ్ చేసేట ప్పుడు జాగ్రత్తలు పాటించాలని అగ్నిమా పక అధికారి బాలహుసేన్ అయ్య పేర్కొ న్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక విశ్వభారతి హైస్కూల్లో స్విమ్మింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో విద్యార్థులు అగ్గి పెట్టెలతో చలగాటం వద్దని ఎక్కడైనా విపత్తులు జరిగినప్పుడు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అన్న విష యాలపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు మంటలు ఆర్పే విధానం, విన్యాసాలు ద్వారా చేసి చూపించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామచంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు రఘునాథరాజు, గంగరాజు, అగ్నిమాపక సిబ్బంది చంద్రశేఖర్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణకు ఘన నివాళి



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: సాయిబాబా అనాథాశ్రమంలో సర్వే పల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సిటీ ఉపాధ్యక్షుడు కొండ సుబ్బయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అమ్మా నాన్న తరువాత ఆ స్థానం గురువులదే అని ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని చదువులో పేద చిన్నా, పెద్ద అనేది లేదని ప్రతి ఒక్కరూ చదువుకొని మంచి ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆర్కే సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీం ఐటీడీపీ సభ్యులు రియాజ్, సాయిబాబా శరణాలయ కార్యదర్శి బద్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ మహాశివునికి పుష్పాభిషేకం



తంబళ్లపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ మహాశివునికి సోమవారం భక్తులు అఖండ పుష్పాభిషేకం నిర్వహించారు. స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు, సహస్ర నామార్చన ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున నిర్వహించారు. ఆల యానికి సమీపంలో గౌరమ్మ ఆలయంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సంతానం కోసం అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆలయం ముందు సాష్టాంగ నమస్కారం అనంతరం ముడుపులు కట్టారు. వీరన్నగెవి, వినాయకుని గుడి, నవగ్రహాలు, ఎలకతీర్థంలో సైతం భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. తొలుత కొండ మధ్యలో గల వెలుగు మల్లమ్మ ఆలయంలో అమ్మవారికి తొలిపూజ నిర్వహించడం ఆన వాయితీ. భక్తులు ఆమెకు పూజలు నిర్వహించి అనంతరం కొండ ఎక్కి స్వామిని దర్శించుకుంటారు. మల్లయ్యకొండ కింద సైతం వినాయకునికి పూజలు నిర్వహిం చారు. కొండపై మొక్కుబడులు ఉన్న భక్తులు స్వామికి తలనీలాలు సమర్పించి అనంతరం పుష్కరిణిలో స్నానమాచరించి తడి వస్త్రాలతో స్వామి వారి ఎదుట సాష్టాంగ నమస్కారాలు చేశారు.

## ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టాలి

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి



గుర్రంకొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండల నాయకులు ఓటర్ల జాబితా పై దృష్టి పెట్టాలని పీలేరు టిడిపి ఇన్‌ఛార్జ్ తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నక్కా మధుసుధన కళ్యాణ మండపంలో మండల తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భం గా నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రెండు చోట్ల ఓటర్ల జాబితా లో వున్నట్లయితే వాటిని సరిచేయాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు నమోదు చేయించాలని సూచించారు. సర్పంచులు గెలిస్తేనే పెద్దగా గుర్తింపు రాదని, ఎలక్షన్‌లో ఎమ్మెల్యేలను గెలిపిస్తేనే పార్టీ అధ్య క్షులు చంద్రబాబు దగ్గర మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. అందుకు ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో దద్దాల హరిప్రసాద్ నాయుడు, మండల అధ్యక్షులు నాయిని జగదీష్‌కుమార్, నాయకులు మురళీ కృష్ణ, ఏజాజ్‌అహ్మద్, నౌషాద్‌అహ్మద్, చలపతి, వెంకటరమన, అనిల్ కుమార్, వాసుదేవయ్య, యన్. రెడ్డెప్పరెడ్డి, యన్. బయ్యారెడ్డి, యన్. వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, చలమారెడ్డి, శ్రీరాములు, యస్. వెంకటరమణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి



మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా తనయుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాద కర సంఘటన సోమవారం బి.కొత్తకోటలో జరిగింది. కర్నాటక రాష్ట్రం చింతామణి తాలూకా బాలిరెడ్డిపల్లెకు చెందిన నీలమ్మ(30) వ్యవసాయ పనుల చేస్తుండేది. ఈమెకు ఇద్దరు కుమారులు శనివారం కుమారునితో కలసి తంబల్ల పల్లె మండలం కోసువారిపల్లెలో జరిగే గంగజాతరకు బంధువుల ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో జాతర ముగించుకొని సోమవారం పిటిఎం మండలం గొడుగు వారిపల్లెలో మేనళ్ళుడు నవీన్‌తో ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలు దేరింది. మల్లెలక్రాస్ వద్ద ఎదురుగూ వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో అదుపుతప్పి బోల్తాపడింది. ఘటనలో నీలమ్మ వాహనంనుంచి కిందపడి అక్కడిక్కడే దుర్మరణం చెందింది. నీలమ్మ కుమారుడు దనుష్(7) తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాలున్ని చికిత్స కోసం 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. బి.కొత్తకోట పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతురాలి వివరాలు సేకరించి బాధిత కుటుంబీకులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో బాధిత కుటుంబంలో విషాదం నెల కొంది. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

### – స్పందనలో జిల్లా ఎస్పీ అన్బురాజన్



కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారుల ను ఆదేశించారు. సోమవారం నగరంలో ని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందన కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్క రించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## అగ్ని ప్రమాదం పట్ల అవగాహన కలిగి ఉండాలి

### – సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి



కడప క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన సోమవారం కడప అగ్నిమాపక కేంద్ర పరిధిలో గల నాగ రాజు పేట దగ్గర గల కోటిరెడ్డి మహిళా డిగ్రీ కాలేజీ వద్ద విద్యార్థులకు, టీచర్లకు కర పత్రాలు పంచి ఇంటిలో వాడుతున్న వంట గ్యాస్ వలన కలిగే ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో వారికి అవగాహన కల్పిస్తూ వారిచేత ప్రయోగ పూర్వ కంగా చేయించడం జరిగింది. అగ్నిప్రమాదాల గురించి, ప్రథమ చికిత్స పై జాగ్ర త్తలను డెమోల ద్వారా వివరించారు. విపత్తులు సంభవించినప్పుడు వీలైనంత త్వరగా 101, 08562-24229, 9963737191 నంబర్లకు సమాచారం తెలపాల న్నారు. కార్యక్రమంలో కడప అగ్నిమాపక సిబ్బంది కళాశాల ప్రధానోపాధ్యాయు లు డా.పి.సుబ్బలక్ష్మమ్మ, సహ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీదేవి, ఉపాధ్యా యురాళ్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో అక్రమాలు అరికట్టండి



లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర దేవస్థానం ఆవరణలో కొంత మంది రాజకీయ పలుకుబడితో స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు చేసు కుంటున్నారని బీజేపీ మండలశాఖ అధ్య క్షుడు వెంకట రామరాజు, కార్య దర్శి చెంచర్ల ఆంజనేయులు సోమవా రం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ దేవస్థానం ప్రాంగణంలో చుట్టూ అక్ర మాలకు గురై కొంత మంది వ్యాపారాలు మరీ కొంత మంది ఇల్లు నిర్మిం చుకున్నారని రాజకీయ పలుకుబడితో ఎంతో మంది దేవస్థానం అధికారులు ఏమీ చేయలేకున్నారని దీనిపైన జిల్లా ఉన్నతాధికారులు గట్టి చర్యలు తీసుకొని అక్రమాలు తొలగించి దేవస్థానం స్థలాన్ని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గంగమ్మ భూ ములు స్థలాలు ఆక్రమించుకున్నారని వారిపై గట్టిగా చర్యలు తీసు కోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ త్వరగా నిర్మించాలని వినతి



జమ్మలమడుగు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: జమ్మలమడుగు పట్టనంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులలో భాగంగా పాఠశాల చుట్టూ ఉన్న ప్రాంగణాన్ని తొలగించి నేటికి దాదా పు 8 నెలలు కావస్తున్నా ప్రహరీ నిర్మా ణం చేయకపోవడం వలన మధ్యాహ్న భోజనం సమయంలో పందులు, కుక్కలు వచ్చి విద్యార్థుల ప్లేట్లలో మూతులు పెట్టి పిల్లల అన్నాన్ని నేలపాలు చేస్తున్నాయని తక్షణమే ప్రహరీ నిర్మాణం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డీఈవో రాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాడు-నేడు పనులు నాశిరకంగా పనులు చేయడంతో గోడలు బీటలు వాడుతున్నాయని నాణ్యతగా పనులు జరిగేలా చర్య లు తీసుకోవాలని వినతిలో కోరారు. స్పందించిన డీఈవో రెండు నెలల్లో ప్రహరీ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి క్రిష్టఫర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, దళిత నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

## లోకేష్ మాటలు వక్రీకరించి వైసీపీ అసత్య ప్రచారాలు

### – గుత్తికొండ త్యాగరాజు



ములకల చెరువు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం జక్కసానిపల్లి గ్రామ దళితులతో తెదేపా నాయకులు నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తూ ఆ సమయంలో అక్కులప్ప అనే అతను అంబేద్కర్ విదేశీ విద్యపై అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ జగన్‌రెడ్డి దళితులకు చేసింది ఏమీ లేదు అన్న మాటను దళితులు పీకింది ఏమీ లేదు అన్నట్లు వక్రీకరించి వారి సొంత ఛానల్, పేపర్‌లో తప్పుడు ప్రచారం చేస్తూ మార్ఫింగులతో వక్రీకరించడం, అసత్య ప్రచారాలు చేయడం వైసీపీకి తగదని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలను తప్పుదోవ పట్టించడంలో వీరికి సాటి ఎవరూ రారని ఎన్ని తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేసినా వచ్చే ఎన్ని కల్లో టీడీపీని అధికారంలోకి తెచ్చి చంద్రబాబును ప్రజలు సీఎంని చేయడం ఖాయం. కనుక ఇకనైనా లోకేష్, చంనరదబాబులపై అసత్య ప్రచారాలు మాను కుంటే మంచిదని, ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బాలకృష్ణారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



ములకల చెరువు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు తప్పని సరిగా అవగాహన కలిగి ఉండా లని అగ్నిమాపక లీడింగ్ ఫైర్‌మెన్ కృష్ణ య్య, గణేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమ వారం మండలంలోని సోంపల్లె పంచా యతీ, రొడ్డివారిపల్లె వీఎస్‌ఆర్ఎం స్కూ లు నందు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డెమో నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రమాదాం జరిగి నప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, చేపట్టాల్సి న నివారణ చర్యలపై విద్యా ర్థుల కు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

## భవన కార్మికుడు మృతి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : అతిగా మద్యం సేవించి భవన కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి మొలకలచెరువు మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు కర్నాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన రవి(47) భవన నిర్మాణ కార్మికుడు ఈ నేపథ్యంలో ఇటీవల పనుల చేసేందుకు ములకలచెరువు మండలం అడవిచెరువు గ్రామానికి వచ్చాడు. ఆదివారం రాత్రి అతిగా మద్యం సేవించి కిందపడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. పోలీసులు విచారించి ఘటనపై ఆరా తీశారు. మద్యం అతిగా సేవించారని స్థానికులు తెలపడంతో ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## ఫాతిమాలో పీజీ వైద్య విద్యార్థుల ఇఫ్తార్ విందు



ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: కడప నగర శివార్లలోని ఫాతిమా వైద్య కళాశాలలో ఉన్న పీజీ విద్యార్తులు 'ముస్లింలు పవిత్రమైన మాసం అయిన రంజాన్ సందర్భంగా విద్యార్తులకు, ఉద్యో గులకు ఇతరులకు అందరికి ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళా శాల సెక్రటరీ జవ్వాద్ ఏఓ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సల్మాన్‌ముర్తుజా, డైరెక్టర్ డా.జయరామిరెడ్డి, ఎంసీ డాక్టర్ ఓబులేసు, వైస్ ప్రిన్సిపల్ డా.రామమనోహర్‌రెడ్డి, ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## ఒక్కరు కాదు, ఇద్దరు కాదు



ములకల చెరువు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఒక్కరూ, ఇద్దరు కాదు.. ఏకంగా ఏడుగురు బైకుపై కుర్రాల్లు సోమవారం స్థానిక పీటీఎం రోడ్డులో జడ్పీ హైస్కూలు వద్ద ఉండగా ప్రభాతవార్త కెమేరా కంట పడ్డారు. ఇలా బైకులపై ప్రయాణించే వాహనాలను, సీజ్ చేసి వాహన యజ మానుల లైసెనులను శాశ్వతంగా రద్దు పరచాలని ప్రజలు కోరారు.

## ఆదర్శంగా నిలిచిన వ్యక్తి రవిబాబు

### – ఆమూరి బాలదాసు



కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: జాతీయ అంబేద్కర్ బుద్దిస్ట్ కేంద్ర ప్రభుత్వంలోని అనుబంధ సంస్థ ప్రతిష్టా త్మకమైన అంబేద్కర్ రత్న బిరుదును దాదాస్ సంస్థ అధినేత పీఎం రవికుమార్ బాబుకు ఢిల్లీలోని కేంద్ర మంత్రులు ప్రదానం చేసి సత్కరించడం హర్షించదగ్గ విషయమని తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాల దాసు అన్నారు. అవార్డు గ్రహీత పీఎం రవికుమార్ బాబును కడపలోని ఉక్కాయ పల్లెలో ఆయన కార్యాలయం వివిధ సంఘాల నాయకులతో బాలదాసు ఘనంగా సత్కరించారు. రవికుమార్ బాబు స్వతహాగా సేవా తత్వరత కలిగిన కడపలో స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు పేద విద్యార్థులకు, అనాథలకు వయో వృద్ధులకు ఆశ్రమాలు కల్పించి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి రవి బాబు అన్నారు. సన్మానించిన వ్యక్తుల్లో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి కొప్పర్తి వెంకటరమణ, లోక్ జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దివీటి నాగముని, దూదేకుల సంఘం జిల్లా నాయకులు అజ్మతుల్లా ఏపీ దళిత మిత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్ హోలీ సీడ్స్ మినిస్ట్రీ అధ్యక్షులు పాస్టర్ నన్నం మాణి క్యం, ఎమ్మార్పీఎస్ నాయకులు, జెల్లీ వెంకటనాథ పాల్గొన్నారు.

## అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐపై అభియోగాలు తగదు

### ఎమ్మెల్యే రాచమల్లు తక్షణమే రాజీనామాచేయాలి



ప్రొద్దుటూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త: దేశంలోనే స్వయం ప్రతిపత్తి గల అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన సిబిఐపై వైయస్ వివేక హత్య కేసులో నిజాయితీగా దర్యాప్తు చేయడం లేదని ఎమ్మెల్యే రాచమల్లు అభియోగాలు మోపడం తగదని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్యను అప్పటి అధికారంలోని టిడిపి ప్రభుత్వంపై నిందలు మోపి ఆ సాను భూతితో వైసిపి అధికార పీఠం దక్కించుకుందని విమర్శించారు. అప్పటి ప్రతి పక్ష వైసిపి వివేక హత్య కేసు పై సీబీఐ విచారణ కోరి అధికారం చేపట్టిన అనం తరం సిబిఐ దర్యాప్తు అవసరం లేదని సిఐడి విచారణకు ఆదేశించినది విమ ర్శించారు. వైయస్ భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్టుగా వైసీపీ శ్రేణులు ర్యాలీ లు ధర్నాలు నిరసనలు తెలపడం సిగ్గుచేటు అన్నారు. కొన్ని శక్తులు ప్రభావి తం మేరకు దర్యాప్తు జరుగుతోందన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలకు స్పందిస్తూ కేంద్రంలో వైసీపీకి అండ గాకుతున్న బిజెపి రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉండగా ఎవరు ప్రభావితం చేస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. వైయస్ వివేక హత్యపై సిబిఐ విచారణ వేసిన సమయంలో వైయస్ అవినాష్ రెడ్డిపై నేరాన్ని ప్రోత్సహిం చాడని రుజువు చేసినా తన మనస్తత్వాన్ని ఒప్పించినా తనతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అంతా రాజీనామా చేస్తా నన్న మాటలు గుర్తు చేస్తూ ఎంపీ అవినాష్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను నిందితులుగా చేర్చిన నేపథ్యంలో తక్షణమే ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి రాజీ నామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వివిఎస్ ముక్తిఆర్ మాట్లా డుతూ అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐ చట్ట ప్రకారమే నిందుతులను విచా రించి అదుపులోకి తీసుకుంటుందని ఆ సంస్థను ఎవరు ప్రభావితం చేయలే రన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని పోలీసులను ప్రతిపక్ష నేతలను ఇబ్బందు లకు గురి చేయడానికి వాడుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో ఆధార్ క్యాంప్

చాపాడు ఏప్రిల్ 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామ సచివాలయం యం దు 18వ తేదీ నుండి 20 తేదీ వరకు ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మం డల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు తెలిపారు. 2010 సంవత్సరం నుండి 2016 సంవత్సరం మధ్యలో ఆధార్ పొందినవారు. పాన్ కార్డు. ఓటు గుర్తింపు కార్డు, బ్యాంక్ ఎకౌంట్ పుస్తకము, రేషన్‌కార్డు అప్లోడ్ చేయిం చు కోవాలన్నారు, కొత్త ఆధార్ కార్డు కొరకు జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు, తల్లిదండ్రుల ఆధార్‌కార్డులు తీసుకురావాలని సూచించారు. ఆధార్ క్యాం పును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## యువగళం పాదయాత్రలో పుట్టా



చాపాడు ఏప్రిల్ 17, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ యువ గలం పేరుతో చేపడుతున్న పాదయాత్ర నేటికీ 73వ రోజు కర్నూలు జిల్లా ఆలూ రు నియోజకవర్గంలో కొనసాగు తుంది. పాదయాత్రకు మద్దతుగా మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తో పాటు, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి ముని శేఖర్ రెడ్డి లు నారా లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన యువకులు

### ప్రారంభించిన మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బంగారురెడ్డి



ప్రొద్దుటూరు ఏప్రిల్ 17, ప్రభాతవార్త: రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దప్పిక తీర్చుటకై 32 వార్డు యువకులు ముందుకు వచ్చి తమ వంతుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందకరమని మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 32వ వార్డు పరిధిలో గాంధీపార్క్ సమీపంలో శ్రీరామ అపార్ట్మెంట్ పక్కన గౌస్, సాయి, సురేంద్రల మిత్ర బృందం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని 32వ.వార్డు కౌన్సిలర్ తో కలసి ఆయన ప్రారంభించారు. ప్రజా సేవలో యువకులు ముందుండాలని సూచిం చారు. వేసవికాలంలో ఇలాంటి చలివేంద్రాలు పట్టణంలో మరన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

వేంపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :



అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అగ్నిమాపక శాఖ ఇన్‌ఛార్జి అధికారి డి.శివకుమార్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం వేంపల్లెలోని వివేకానంద హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో మండే స్వభావం ఉన్న వస్తువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకవేళ మంటలు చెలరేగినప్పుడు వాటిని ఎలా ఆర్పివేయాలో డెమో ద్వారా వివరించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందితో మాక్ డ్రిల్ చేయించారు. అలాగే కరపత్రాలు పంపిణీ చేసి ప్రమాదాల తీవ్రతపై విచారణ చర్యలపై అగ్నిమాపక పరికరాల వినియోగంపై విద్యార్థులకు వివరించారు. ఎటువంటి అగ్నిప్రమాదాలు సంభవించినా వెంటనే 101కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, ఫైర్‌మెన్స్ వెంకట సుబ్బయ్య, హరిబాబు, మహమ్మద్ సాలార్, డ్రైవర్ అపరేటర్ చిన్న పెద్దయ్య, సిబ్బంది రెడ్డి ప్రసాద్, ప్రభాకర్‌రావు, వెంకట రమణాచారి, విద్యార్థులు, తదితులు పాల్గొన్నారు.

## దుష్టత్రయ పార్టీల పాలనలో సీమకు నవమోసాలు

వేంపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :



బీజేపీ, వైకాపా, టీడీపీలు రాయలసీమ ద్రోహపు పార్టీలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహుకేతువులుగా దాపురించాయని ఘాటుగా విమర్శించారు. మూడు పార్టీల పాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. రాయలసీమకు సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో ఎన్ఐఎఎల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్ పరికరాల ప్రాజెక్టు మూతపడిందన్నారు. రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ పాలనలో మంజూరైన కడప-రాయచోటి-మదనపల్లె-బెంగళూరు కొత్త రైలు మార్గం పనులు నిధులు లేక నిలిచిపోయాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా నిధుల కొరత కారణంగా నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులు ఎగువ భద్ర, ఆల్మట్టి ఎత్తు పెంపు, పాలమూరు-రంగారెడ్డి, దిండి ప్రాజెక్టులను అడ్డుకోవడం లేదన్నారు. దుష్టత్రయ పార్టీలైన బీజేపీ, వైకాపా, టీడీపీలను రాయలసీమ పొలిమేరల నుండి తరిమికొట్టాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు.

## రెడ్డివారిపల్లె స్వగ్రామంలో జగనన్నే మా నమ్మకం

### హారతులు పట్టిన ఎమ్మెల్యే స్వగ్రామ ప్రజలు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారిపల్లె నందు సోమవారం మధ్యాహ్నం జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సొంత గ్రామమైనందున గ్రామస్థులతో ఆప్యాయత అభిమానంతో పలకరింపులు చేశారు. గ్రామంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనిఆవసులు వస్తున్న సందర్భంలో గ్రామానికి చెందిన శ్రీకారం శివయ్య, మస్తాన్, సాయి, హరిక్రిష్ణలు పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని గంగమ్మ దేవాలయం వద్ద పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, శ్రీకారం హరిక్రిష్ణ, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సుధాకర్‌రాజు, సుదర్శన్‌రాజు, వైసిపి

## వైభవంగా తిరునాల మహోత్సవం

చిట్వేలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భవానిశంకరస్వామి ఆలయంలో తిరుణాల మహోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం వేకువజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, రుద్రహోమం, ధ్వజారోహణం, స్వామివారికి మహోపన్యాస రుద్రాభిషేకం, అమ్మవారికి పంచామృతాభిషేకం, మహా పూర్ణాభిషేకం తదితర ప్రత్యేక పూజలను పండితులు అరవిందశర్మ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. సాయంత్రం లోక కళ్యాణార్థం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు అత్యంత శోభాయమానంగా కళ్యాణం జరిపించారు. మధ్యాహ్నం, రాత్రి భోజన దాతలుగా మద్యల మహేష్, శోభా దంపతులు నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరై పూజా కార్యక్రమాలను, కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వీక్షించారు. గ్రామ ప్రజలు, పెద్దలు, యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కోదండరామునికి హుండీ ద్వారా 21 లక్షలు ఆదాయం

ఒంటిమిట్ట ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

స్థానిక కోదండరామునికి హుండీ ద్వారా 21లక్షలా 6వేలా950 రూపాయలు ఆదాయం వచ్చినట్లు టిటిడి ఆదికారులు తెలిపారు. నెలకు సంబందించి హుండీ ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని బ్యాంక్‌లో జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి ఆదికారులు, పరకామణి ఆదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా అభివృద్ధి చూపుతున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నఓరంపాడు పంచాయతీలోని దిగువపల్లె, జ్ఞానంపల్లె తదితర గ్రామాల్లో జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే విధంగా జగనన్న ప్రభుత్వం పేదలకు ఎంతో మేలు చేస్తోందని మళ్లీ జగనే సీఎం కావాలంటే ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముక్కా రమేష్‌రెడ్డి, బొమ్మవరం సర్పంచ్ గంగరాజు, ప్రేమ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలును త్వరితగతిన పూర్తి చేయాలి

### - ఎపిఎంఐడిసి అధికారులుకు సూచించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలును త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎంఐడిసి అధికారులుకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశారు. జూలైలోగా పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఈ కృష్ణా, ఈఈ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కమిటి ఛైర్మన్‌గా ముద్దలూరు సుబ్బరామరాజు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మార్కెట్‌కమిటి ఛైర్మన్‌గా మండలంలోని కెఆర్ కండ్రిక గ్రామానికి చెందిన ముద్దలూరు సుబ్బరామరాజు ఛైర్మన్‌గా బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వైసిపిపార్టీ స్థాపించినప్పటి నుండి స్థానిక ప్రజాప్రతినిధుకు వీరవీధేయుడిగా పనిచేశారని, పార్టీలో అన్నిరంగాల్లో ముందుకు సాగుతూ విధేయతే పెట్టుబడిగా సాగించారు. అన్నివర్గాలకు అందుబాటులో ఉంటూ చక్కటి మృధుస్వభావిగా సుబ్బరామరాజు మార్కెట్‌కమిటి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన ప్రమాణస్వీకారం బుధవారం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల, అన్నమయ్య ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న యంత్రాలపై కేసు

### - తహసీల్దార్ పీర్‌మున్నీ

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం జిల్లెళ్లమడక చెరువు నుంచి వై.కోట గ్రామానికి చెందిన జేసీబీ, కొన్ని ట్రాక్టర్లతో అక్రమ మట్టి రవానా చేస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించి యంత్రాలను ఓబులవారిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించడంతో సోమవారం తహసీల్దార్ పీర్ మున్నీ జేసీబీకి రూ.10వేలు, ట్రాక్టర్లకు రూ.10వేల నుంచి రూ.7వేల వరకు అపరాధ రుసుము వేసి కేసులు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా రాత్రైనా, పగలైనా చెరువుల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టబద్ధమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కొంత కాలం క్రితం పంచాయతీలో ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడడం, మట్టిని తరలించడం చేస్తున్నారని అటువంటి వారిపై మాకు ఫిర్యాదు అందిన వెంటనే కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేసి ప్రభుత్వానికి చలానా రూపంలో డబ్బులు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామచంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఆర్ఐ రామ్మోహన్ వీఆర్వో హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

చిన్నమండెం, ఏప్రిల్ 17ప్రభాతవార్త:



చిన్నమండెం టౌన్ హజరత్ షా అలీ గంజేషాహిద్ బాబా దర్గాలో ముస్లిం సోదరులు ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందుకు సోమవారం మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ హాజరై దర్గా నందు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తోహిద్ ఖాన్, జిల్లా తెలుగు యువత రాంప్రసాద్‌నాయుడు, వాజిద్, తంజీర్, సైపుల్లా, వాజిమ్, ఫారుక్, షాదిక్, జాఫర్ ఖాన్, షాబుద్దీన్, జబీబుల్లా, మహమ్మద్ షరీఫ్, శంకర్, బాలచంద్రా యాదవ్, సిద్దయ్య, శివ, బడిశెట్టి రవి, వాకా వాసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం

### - ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించడంలో విద్యుత్ అధికారుల సేవలు అభినందనీయం అని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వాసవీ క్లబ్ వి206ఎ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరి దొంతంశెట్టి జయకుమార్, తుమ్మలపెంట సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విద్యుత్ శాఖ ఏడిఈ రవిచంద్ర శేఖర్, ఏఈ చిన్నయ్య సహకారంతో సుమారు 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు. మజ్జిగ వితరణకు సహకరించిన విద్యుత్ శాఖ అధికారులను శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వాసవీ క్లబ్ వి206ఎ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరి దొంతంశెట్టి జయకుమార్, తుమ్మలపెంట సురేష్ బాబు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో వేసవి కాలం గానీ, వానా కాలం గానీ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. విద్యుత్ శాఖలోనే కాకుండా ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు వారి వంతు సహాయంగా తమ మానవత్వాన్ని చాటుకొని మజ్జిగ వితరణ కార్యక్రమానికి కృషి చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం ఏడిఈ రవి చంద్ర శేఖర్, ఏఈ చిన్నయ్య లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు ఉచిత మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి రోజూ మధ్యాహ్న సమయంలో దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో తాము కూడా పాల్గొనడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. రాబోవు రోజులలో కూడా విద్యుత్ శాఖ తరుపున తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్‌మెన్ మల్లిఖార్జున, వలి, ఆదినారాయణ, నాగరాజు, శివ కుమార్, బాబ్జాన్, లైన్ ఇన్‌స్పెక్టర్ గోవిందు, భరత్ కుమార్, దినేష్, మీరావలి, సుబ్బారావు మరియు వాసవీ క్లబ్ సెక్రటరి పెసల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, తులసి వెంకట సుబ్బయ్య, లోకేష్, ఉరిమి నాగేంద్ర, మున్సిపల్ సిబ్బంది సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

## రెండు లీటర్ల సారాయి స్వాధీనం - ఒకరు అరెస్ట్

చిన్నమండెం, ఏప్రిల్ 17ప్రభాతవార్త:

మండలంలోని కలిబండ గ్రామం పంచాయతీ సమీపంలో నాటుసారాయి అమ్ముతున్న మంచింటి చిన్న వెంకటరమణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రెండు లీటర్లు నాటుసారాయి స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. కనుమలోపల్లి గ్రామం గొల్లపల్లికి చెందిన వెంకటరమణ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ ఇలా నాటుసారాయి అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్యశిబిరం

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



స్థానిక డిగ్రీ కళాశాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్‌చైతన్య సోమవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తమం సూచన మేరకు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అధ్యాపకులు, కళాశాల సిబ్బందికి కూడా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సచివాలయ వైద్య సిబ్బంది కె.మహేశ్వరి, కె.రామలక్ష్మి, ఆశావర్కర్ పూర్ణిమ, అధ్యాపకులు ఐఎల్ఎన్ చంద్రశేఖర్, రామక్రిష్ణ, పిడి మేజర్ విజయభాస్కర్, డాక్టర్ చంద్రమోహన్, సుజాత, జనార్దన్ పాల్గొన్నారు.

## ఎస్వీ విద్యామందిర్ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

రాయచోటి, ఏప్రిల్ 17ప్రభాతవార్త:




స్థానిక రాయచోటి కొత్తపేటలో సన్‌రైజ్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.వి. విద్యామందిర్ హైస్కూల్‌లో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టీయు నాయకులు శ్రీనివాసరాజు, వి.ఆర్. విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకట్రామిరెడ్డి, సంబేపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదటిగా జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమంలో విఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని తెలిపారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి సరైన విద్యతో ఆటలు, పాటలు అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ సమావేశం ముగిసిన అనంతరం విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

## అగ్నికి దగ్ధమవుతున్న అడవులు

### నివారణ చర్యలు చేపట్టిన అధికారులు

చిట్వేలి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

సుధీర్ఘ విస్తీర్ణంతో అన్నిరకాల జంతువులకు నివాసమై ప్రత్యేక పేరును సంతరించుకున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అభయారణ్యం కొందరి మూర్ఖత్వపు చర్యల వల్ల గత 4 రోజులుగా పలుచోట్ల మంటలు వ్యాపించి దగ్ధమవుతోంది. అగ్నికి వీస్తున్న గాలులతో ఆజ్యం పోసినట్లు మంటలు పలుచోట్ల వ్యాపిస్తూ ఉన్నాయి. యుద్ధ ప్రాతిపదికన అధికారులు మంటలను ఆర్పి నష్టాన్ని నివారించేందుకు తమశక్తివంచన లేకుండా కష్టపడుతున్నప్పటికీ ఎగిసిపడుతున్న మంటలు పలుచోట్లకు వ్యాపిస్తున్నాయి. పీలుస్తున్న ప్రాణవాయువును అందించడంలోనూ వర్షాలు కురిసేందుకు చెట్టే మూలాధారం. స్వతహాగా ఏ కొందరు తప్ప చెట్లను పెంచి రక్షిద్దామన్న ఆలోచన అందరికీ ఉండదు. కాగా సహజసిద్ధంగా ప్రకృతి మనకు ప్రసాదించిన అడవులను కొందరు అనాలోచిత చర్యల వల్ల పోయేదేముంది ఒక అగ్గిపుల్ల కదా అన్న భావనతో అడవులకు మంట పెట్టి సంవత్సరాల పొడవునా పెరిగి చెట్టుగా మారిన వృక్షాలను, అడవిని ఆసరాగా చేసుకుని జీవిస్తున్న పలు రకాల జంతువుల ఆవాసాలను సర్వనాశ నం చేస్తున్నారన్నది ముమ్మాటికి జగమెరిగిన సత్యం. ఇన్ని తెలిసినా ఎండాకాలం వచ్చిందంటే చాలు ఏ పక్కకు చూసినా కొండలు అగ్నికి ఆహుతి వుతున్నాయి. కాగా సంరక్షించడంలో అధికారులు సాహసం చూపినప్పటికీ ఎలాంటి ప్రత్యేక వసతులు లేకపోవడంఓ మంటలను అదుపు చేయలేని పరిస్థితి కనిపిస్తూ ఉంది. ఏది ఏమైనా అడవులను రక్షించడం కేవలం అధికారుల వల్ల మాత్రమే అయ్యేది కాదు. ప్రతి మనిషి బాధ్యతగా మెలిగి తోటివారికి అవగాహన కలిగిస్తూ అడవికి నిప్పు సమస్త మానవాళికి ముప్పు అన్న లగ్నసత్యాన్ని నమ్మి మనమందరం పాటించిన ప్పుడే అడవుల సంరక్షణ సాధ్యమవుతుందని పలువురి వాదన.

**ఎఫ్ఆర్ఒ నారాయణ వివరణ :-**

ఈ విషయం చిట్వేలి మండల రేంజ్ ఇంచార్జి అధికారి ఆర్.నారాయణ మాట్లాడుతూ కొందరు అనాలోచితపు చర్యలు వల్ల ఇది ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అడవుల్లోకి వెళ్లేందుకు ఎవరికి అనుమతి లేదని అన్నారు. ఎవరైనా తారాసపడినట్లయితే చట్టరీత్యా శిక్ష అర్హులు అవుతారని అన్నారు. అడవులు ప్రకృతి ప్రసాదించిన వరాలని.. వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని తెలిపారు. మంటలను ఆర్పుటకు మా సిబ్బంది రాత్రింబవళ్ల శ్రమిస్తున్నారని అన్నారు.

## రోడ్లు, భూగర్భ డ్రైనేజి నిర్మాణాల పరిశీలన

పులివెందుల రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :

పులివెందులలోని జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న రోడ్లు, భూగర్భ డ్రైనేజి నిర్మాణాలను పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అలాగే ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల కోసం వినియోగిస్తున్న సిమెంటు ఇటుకల తయారీని పరిశీలించి కాంట్రాక్టరుకు తగు సూచనలు ఇచ్చారు. నాణ్యతపై ఏవైనా ఫిర్యాదులొస్తే సంబంధిత కాంట్రాక్టరు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యుదయానికి సిఎం కృషి

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



నందలూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నందలూరు మండల వెలుగు కార్యాలయంలో స్వయం సేవక్ సంఘాల మహిళలతో ఎపిఎం వసుంధర నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ముఖ్యఅతిథులుగా రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, నందలూరు మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. వారికి మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరులోని స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులకు మూడు విడతలుగా 6.90 కోట్లు వైఎస్ఆర్ ఆసరా ద్వారా మహిళల ఖాతాల్లో జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పలు కార్యక్రమాలను మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ ఆర్ ఆసరా నిధులతో పాటు బ్యాంకు రుణం, సబ్సిడీ అందించి మహిళలకు ఆదాయ వనరులు పెంచుకొనేందుకు దోహదపడుతున్నారన్నారు. బ్యాంకు వారు మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాలని చెప్పారు. చంద్రబాబు మహిళలకు బేషరతు రుణమాఫీ చేస్తానంటూ మోసం చేశారన్నారు. మహిళలను అన్నివిధాల మోసం చేసిన చంద్రబాబు మాటలను గుర్తించుకోవాలన్నారు. అన్నిరకాలుగా మహిళలకు అండగా నిలుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి అను దీప్ జయసింహా, మండల వైస్ ఎంపిపి-2 తుమ్మల శ్రీధర్ భావన, ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గడ్డం జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లాఖాన్, మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, నందలూరు గ్రామ సర్పంచ్ మోడపో తుల సుభాషిణి, రాము, డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, నడివీధి సుధాకర్ అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, స్వామినాథస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ సౌమిత్రి, గుణయాదవ్,

## ఇంటి వద్దకే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఖాదర్‌వలి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిష్ఠాత్మకంగా ఇంటి వద్దకే వైద్య సేవలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా॥ ఎస్.ఖాదర్‌వలి అన్నారు. సోమవారం బద్వేలు మండలం రాజుపాళెం సచివాలయం వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రంలోని అప్పరాజుపేట గ్రామంలో డా॥ పి.జ్యోత్స్న, మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఖాదర్‌వలి మాట్లాడుతూ జిల్లా మరియు రాష్ట్ర ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఒక వరం లాంటిదని, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, బాలింతలకు, సంక్రమణ, అసంక్రమణ వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి, 14 రకాల రక్త పరీక్షలు, 105 రకాల మందులతో వ్యాధులను నివారణ చేస్తుందన్నారు. రక్త హీనత ఉన్నవారికి ఐరన్, క్యాల్షియం మాత్రలు ఇచ్చి వారికి పోషకాలు కలిగిన ఆహారం, ఆకు కూరలు, ప్రొటీన్లు, విటమిన్లు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్య విద్య ద్వారా చైతన్యపరచాలని ఆదేశించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. అలాగే షుగర్, బీపి, గ్యాస్ట్రిక్ ట్రబుల్, డెంగ్యూ, మలేరియా, టీబి పరీక్షలు, హెచ్ఐవి, సిఫిలిస్ వాటర్ పరీక్షలు, గర్భ నిర్ధారణ పరీక్షలతో పాటు 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ తెలియజేశారు. రాజుపాళెం సచివాలయం పరిధిలోని గ్రామాలలో నెలకు రెండు సార్లు 104 వాహనం వస్తుందని, దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన వారి వివరాలు రికార్డు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాదర్‌వలి సచివాలయ ఏఎన్ఎం నాగమణి, సిహెచ్‌వో రాధకు సూచించారు. కార్యక్రమంలో 104 సిబ్బంది, ఏఎన్ఎంసి హెచ్‌వో, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సలావుద్దీన్‌ను పరామర్శించిన రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ మైనారిటీ నాయకులు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ భర్త సలావుద్దీన్‌ను రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం రంజాన్ ప్రార్థనలు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడపలో చికిత్స అనంతరం స్వగృహానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సలావుద్దీన్ ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలిసి రోడ్డు ప్రమాద వివరాలను అడిగితెలుసుకుని పరామర్శించారు. శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలపై వీరిపురి మధ్య సుదీర్ఘ చర్చ కొనసాగింది. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు ఎవరు పెద్ద పీట వేస్తారో వారికే తన సంపూర్ణ మద్దతు ఉంటుందని సీనియర్ మైనారిటీ నాయకులు సలావుద్దీన్ సూచించారు. రంజాన్ పండుగ రోజు తాను షిర్డి యాత్రలో ఉంటానని, ముందస్తుగా ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదారులందరికి ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని మైనారిటీ నాయకులు సలావుద్దీన్‌కు దుశ్శాలువతో సన్మానించ్చారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనారిటీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనారు.

**ఫోన్లో పరామర్శించిన ఫారూక్ షిబ్లీ:**

రోడ్డు ప్రమాద ఘటనపై మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ షిబ్లీ, రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ మైనారిటీ నాయకులు సలావుద్దీన్‌ను చరవాణి ద్వారా పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తగా వాహనాన్ని నడపాలని సలావుద్దీన్ కు షిబ్లీ సూచించారు.

## మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్‌గా కమలమ్మ

పుల్లంపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం దొండ్లోపల్లె గ్రామానికి చెందిన పూండ్ల కమలమ్మ రైల్వేకోడూరు మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించినట్లు ఆమె భర్త దొండ్లోపల్లె సర్పంచ్ పూండ్ల సుబ్రమణ్యం(మణి) సోమవారం తెలిపారు. బుధవారం రోజు ఈమె రైల్వేకోడూరులో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పూండ్ల సుబ్రమణ్యం దొండ్లోపల్లె గ్రామ పంచాయతిలో ప్రస్తుతం సర్పంచ్‌గా ఉంటున్నారు. ఈయన 2 సార్లు ఆ గ్రామ పంచాయతి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. దాంతో మొదటి నుంచి కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావం తర్వాత వైఎస్ఆర్‌సిపిలోనే కొనసాగుతూ అటు ఇటు చూడకుండా వైఎస్ఆర్‌సిపి నాయకుల వెంట ఉండడం వల్ల పార్టీ ఆ కుటుంబాన్ని గుర్తించి కమలమ్మకు మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్‌గా ఇవ్వటం జరిగిందనేది నగ్నసత్యం. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా బాబుల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆశీస్సులతో ఈ పదవిని వరించినట్లు మణి పేర్కొన్నారు.

## వైసీపీ పాలనలో పేదలకు స్వర్ణయుగం

### - వైసీపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గాజులపల్లె కేశవరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు చెముడూరు గ్రామంలో జగనన్న నీవే మా నమ్మకం, మా భవిష్యత్తు అనే కార్యక్రమం ఐదవ రోజు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ నిర్వహిస్తున్న మెగా పీపుల్ సర్వే ప్రజా మద్దతు పుస్తకానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. కేవలం వారం రోజులలోనే బద్వేలు నియోజకవర్గ స్థాయిలో సీఎం కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్‌కు వేలాది మంది మిస్డ్ కాల్స్ చేసి ప్రభుత్వ విధి విధానాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంకర వేశారు.. తారు మరిచారు

### - నరక యాతన అనుభవిస్తున్న ప్రజలు



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట గ్రామ సమీపాన కొర్లకుంట గ్రామానికి వెళ్లే అడ్డ రోడ్డులో కంకర వేశారు తారు మరమ్మతులు మరిచారని ప్రయాణికులు వాపోతున్నారు. 2 కి.మీ మేర కంకర పరిచి రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా ఉండడంతో పాదాచారులు సైకిల్‌పై వెళ్లే విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు పనులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.